# ట్రాన్స్ఫర్

* రచన: శ్రీ జంగంపల్లి లక్ష్మీరాజమ్ *

★



[కాలేజీలో యిద్దరూ కలిసి మెలిసి చదువుకున్నారు. కలల్ని కలబోసుకుని అవే వరాలవుతాయనుకున్నారు. కానీ, కలలు కరిగిపోయాయి, కలవరాలు మిగిలాయి.]

"ఎంతో చిన్నది జీవితం–యింకా చిన్నది యవ్వనం–అనుభవించరా ఆగదు ఆగదు యవ్వనం" అంటూ ఒక అబ్బాయి గొంతుపోయి పాడుతుంటే, "ఓ అమ్మీ తిక్కరేకింకా–ఒళ్ళంతా తిమ్మిరెక్కిందా" అంటూ మరో బాలుస్వరం అందుకొంది. "దిక్కులు చూడక రామయ్యా పక్కనే ఉన్నది సీతమ్మా" అంటూ మరొకని కామెంట్. రింగ్ రోడ్ మీద ఆ ఆరుగురు హిప్పి యువకుల ప్రతిబింబంగా వస్తున్నారు. వారి ముందు పాతికడుగుల దూరంలో ఓ అచ్చ నవీన నాగరికతకు ప్రతిబింబంలా కనిపిస్తోంది. బెల్ బాటం పాంటు, చారల షర్టు, హైహీల్స్‌తో ఓ రకమైన వేగంతో నడుస్తోంది.

"శభాష్ తల్లీ! కొంచెం నెమ్మదిగా నడు" ఒకడు కామెంట్.

"కంపెనీ ఇవ్వమంటావా, ఒకే లాగున్నాము మొత్తము ఏడుగురవుతాము".

వెంటనే వాడు కామెంట్ చేసి తన ఘనకార్యానికి తనే నవ్వుకుంటున్నాడు.

"నీకు బాగుందిరా ఎత్తు, పల్లాలు చూస్తే, పాంటు చాలా నట్టుందిరా మహా బాధ పడిపోతుంది".

"చీర కొదిలేసి చాలా రోజులయిందా? పాపం మొగాళ్ళ మీద మోజుతో మొగాళ్ళ గుడ్డలేస్తున్నావు".

వాళ్ళ జోకులకు వాళ్ళే నవ్వుకుంటున్నారు. వాళ్ళలో వాళ్ళే ఒకళ్ళ నొకళ్ళు మెచ్చుకుంటున్నారు. ఆ ముందమ్మాయి పరిస్థితి చూస్తే జాలిగా ఉంది. తూలి పడబోయి తమాయించుకొని తడబడుతూ గూనడుగా నడుస్తోంది. వాళ్ళేం ఆగేట్లు లేరు. వాళ్ళతో కామెంట్ చేయవద్దని చెప్పడం అనవసరమే కాదు, పొరపాటు కూడా.

"హల్లో" అప్పటి దాకా వెనకనే ఉన్న నేను ముందుకెళ్ళి పలకరించాను.

చేతిలో పుస్తకాల వైపు చూస్తూ, కాలేజీకా, అమ్మా నాన్నా బాగున్నారా? టకటక ఏదో మాట్లాడేస్తున్నాను. ఇద్దరం చిన్నగా నడుస్తున్నందువల్ల వెనక గ్యాంగ్ నా మాటలే వింటూ ముందుకెళ్ళి పోయింది. అదే మా మొదటి పరిచయము!

"చాలా థేంక్సండీ!" తడబడుతున్న నోటితో చిన్నగా అంది.

"పర్లేదు కానీ, నాదీ ఓ చిన్న రిక్వెస్టు. పోయిగా చీర. మోచేతుల పైదాక జాకెట్టు ఎంతో అందంగా ఉంటే మీకు ఈ డ్రెస్సు బాగా లేదండీ" అతిగా మాట్లాడుతున్నానేమో అనుకుంటూనే అనేశాను.


"చిన్నప్పట్నుంచీ అలవాటండీ" వివరించుకోవటం కోసం కానే జవాబిచ్చి అంతలో ఎదురుగా వస్తున్న రిక్షాను పిలిచి 'వెళ్ళొస్తాన' ని చెప్పి వెళ్ళి పోయింది. నేను చిన్నగా అదే సంఘటనను తలచుకుంటూ కాలేజీ వైపు బయలుదేరాను.

అది నేను కొత్తగా బి.ఎ. లో చేరేరోజు. పాలిటిక్స్ నా ఇష్టమైన సబ్జక్టవడం వలన అదే మెయిన్‌గా తీసుకొని చేరాను. బయట బోర్డు మీద రూమ్ నంబరు చూసి చిన్నగా క్లాసు రూములోకి ఎంటరవుతున్నాను. 'ఆశ్చర్యం!!' ఇందాకటి అమ్మాయి నాతో పాటే క్లాస్ రూమ్‌లోకి ఎంటరవుతుంది. అప్పుడు తెలిసింది తన గురించి తన పేరు 'విమల' అని, ఈ మధ్యనే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చారని నాకు చాలా ఆనందంగా ఉంది. అటువంటి అందమైన అమ్మాయి మా క్లాస్‌మేట్ అని, ఒకే గ్రూప్ అని!

ఓ వారం రోజులు గడిచాయ్. అప్పటి వరకు అదే బెల్ బాటం ప్యాంట్లు, షర్ట్ వేసుకొచ్చిన విమల ఆరోజు శుక్రవారం తను. రోజ్ కలర్ వోణీ. మోచేయి పైదాక అదేరంగు జాకెట్టు, తెల్ల అంగాలో మెరిసి పోతుంది. క్లాసులో అప్పుడే ఎంటరయిన నేను ఆశ్చర్య పోయాను. ఆ రోజు నేనన్న మాటమీద గౌరవం ఉంచినందుకు ఎంతో ఆనందంగా ఉంది. చిన్నగా సిగ్గు పడుతూ చిరునవ్వుతో నా వైపు చూసింది. క్లాస్‌రూమ్ అవడం వలన చిన్నగా నవ్వి దృష్టి మరల్చాను.

అప్పుడే నెలరోజులయినది కాలేజీ మొదలిడి. పాలిటిక్స్ అంటే చిన్నప్పటి నుంచీ ఇష్టముండడంవలన క్లాస్‌లో ఎవరూ చెప్పలేనివి నన్నడిగేవారు లెక్చరర్. ఇంటర్ నుండే పత్రికలలో నా వ్యాసాలు, విమర్శలు, కథానికలు పడుతుండేవి.

ఒకరోజు మా పాలిటిక్స్ క్లాస్‌లో — "ఇవ్వాళ

'ఆంధ్రభూమి'లో మన దేశ రాజకీయ నాయకుల వారి ప్రత్యేకతలు" ఆర్టికల్ చూశారా! చాలా విమర్శ నాత్మకంగా ఉంది మంచి అనుభవంతో వ్రాశారండీ బావుంది, మీరంతా కూడా ఒకసారి చదవండి ఓ మంచి సలహా యిచ్చినట్లుగా చెప్పారు మా లెక్చరర్.

అంతలో ఫ్రెండ్ సర్వంలు లేచి "అది రవిశాస్త్రి వ్రాశాడండి, ఇందాకనే మేమంతా చదివాం. ఒక్క అమ్మాయిలు తప్ప".

"మేం కూడా చదివేశామండీ" అన్నది విమల.

"వ్వాట్! వండర్‌ఫుల్, నిజమా! రవిశాస్త్రి వ్రాసింది నువ్వా... వెరీ గుడ్!" నేను పొందటే అను కున్నాను.

నేను బట్టలు బాగా తెలుసునని. కాని, ఇలా ఇంత కావడ్డి ఉందని తెలీదయ్యా. నేను అనేక సార్లు ఇటు వంటివి వ్రాద్దామనుకున్నాను, నాకు ఎప్పుడో కుదుర లేదు. "కంగ్రాట్యులేషన్స్".

"థాంక్సండీ" లేచి నిలబడి చెప్పాను.

సాయంత్రం కాలేజీ వదలిన తరువాత ఏదో ఆలో చిస్తూ నడుస్తున్నాను.

"రవిశాస్త్రి గారు! వెనక నుంచి పిలిచినట్లుగా ఉంది. వెను తిరిగాను, నాలుగడుగుల్లో ఉంది విమల.

"హల్లో మీరా!"

"మీరాను కాదండీ. విమలను".

"ఏమో అనుకున్నాను బాగానే మాట్లాడుతున్నారే"

"నేనేమీ అనుకోవట్లేదే"

ఇక ఆ టాపిక్ మార్చివేయ దలుచుకున్నాను.

"ఇంటికా బయలుదేరారు"

'కాదండీ గృహానికి"

"మీతో మాట్లాడటం చాలా కష్టం, కొన్ని ట్రెయి నింగు తీసుకోవాలి మీ దగ్గర"

"తర్వాత తీసుకోవచ్చు. ఏంటి పిల్చారు?"

"అరె_మర్చిపోయాను! మీ ఆర్టికల్ నాకు చాలా బాగుందండీ!"

"థ్యాంక్సండి_ అవును నేను బాగా తెలుసా?"

ఎందుకన్నానా అనుకున్నాను! అన్న తరువాత ఏమీ మాట్లాడలేదు.

"మీ రెక్కడుంటున్నారు" మళ్ళీ టాపిక్ మార్చి


ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడిదునవి.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

★

గర్భపోషణకు సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

★

వేఃశ్వేతము, మలబద్ధకమునకు

మాదీ ఫల రసాయనం

★

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

★

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,

మద్రాసు - 600 014.

ఏజెంట్లు :-

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)

విజయవాడ.

అడిగింది. చెప్పాను ఎక్కడుండేది మా కుటుంబం గురించి కూడ చెప్పాను.

"మీరెక్కడుంటున్నారు"

"మేము బ్రాడీపేట. మా వాళ్ళ గురించి చెప్పమంటారు. నాన్నగారు, అమ్మ, తమ్ముడు. అన్నయ్య. నాన్నగారు డి. యస్ పి ఇక్కడే; అన్నయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ బెంగుళూర్‌లో".

ఇక అలా మొదలయిన మా స్నేహం సాయంత్రం షికారుకు కలిసి వెళ్ళేంత వరకు వచ్చింది. తాను సాహిత్యాభిమాని. ఎప్పుడయినా చికాకుగా ఉన్నప్పుడు జోక్సు వేసి ఆ చికాకును పోగొట్టగల చతురురాలు. ఏదయిన సమస్య తనతో చర్చించినప్పుడు ఎంతో తర్కించి ఆలోచించి జవాబిచ్చేది.

తాను చిన్న చిన్న వ్యాసాలు, కథలు వ్రాయడం ప్రారంభించింది. నేను వీలు వున్నంత వరకు సహాయపడేవాడిని.

జీవితంలో కొంత మందికి కాలము ఒక్కొక్క రకంగా నడిచినట్లుంటుంది. నాకు ఈ రెండు సంవత్సరాలు మహా తొందరగా గడిచి పోయి నట్లనిపించింది. ఈ రెండు సంవత్సరాలు అందు బాటులో వున్న విజయవాడ, తిరుపతి, అమరావతిలాంటి చూడదగ్గ ప్రదేశాలు చూస్తూ గడిపేశాము. మా అదృష్టమేమో మా హద్దులు ఎప్పుడూ దాటలేదు. అందువలననే పుకార్లు వాళ్ళు వీళ్ళు ఏదో అంటారని భయం లేకుండా తిరిగాము.

మూడవ సంవత్సరంలోకి ప్రవేశించాము. ఎప్పుడు కాలేజిలో ఏ ప్రోగ్రాం జరిగిన ఏక్టివ్‌గా పాల్గొనటం వలన కాలేజి 'వెల్‌నోన్' పేర్సులో నాది ఒకటయ్యింది.

ఒకరోజు —

"మీరు కాలేజి ప్రెసిడెంట్‌గా పోటీ చేయండి. అమ్మాయిల ఓట్లన్ని పడేటట్లుగా చూస్తాను. జెంట్స్ వరకు బాగానే బలపరుస్తారుగా మిమ్మల్ని" నడుస్తూనే చెప్పుకుంటూ పోయింది:


"ఆఁ ఎందుకా గొడవలు. కాలేజి ఎలక్షన్లంటే కమిటివాళ్ళని, బయటి వాళ్ళ చేతులు మధ్యలో రాజకీయాలు. ఇవన్ని మనం భరించలేము" అంతవరకు ఆ విషయాన్ని ఆలోచించని నేను 'ఈజీ'గా తీసుకుంటూ తోసి పుచ్చా.

"భలేవారే, ఇటువంటి అవకాశం మళ్ళీ రాదు కదా! అందుకే పోటీ చెయ్యమంటున్నాను! అన్నీ తెలుసు కాబట్టే అంటున్నాను" సీరియస్‌గా చెప్పేసింది.

ఆమె సలహాను అనుసరించి పోటీ చేయదల్చుకున్నాను. స్నేహితులు కూడా ప్రోత్సహించేరు. నామినేషను వేశానని మొదట కొంతమంది ఆటంక పరచినా నా నిర్ణయం మారలేదు.

ఎలెక్షన్‌లో "యునానిమస్" గా ఎన్నికయ్యాను.


★ Regd No. 6233




Phone: 21852 ★

♦ కలర్ బనియన్లు : ♦ డోరియా, ♦ జెట్టీలు.

టీవిలో తన పాత్ర కూడా ఉంది. మా ప్రచారంలో తను కూడా కొంతమంది అమ్మాయిల సహాయంతో పాల్గొనేది, ఈల సంబరాలు అందిస్తుండేది. మా పక్షానికి మెయిన్ ఆర్టిస్టు తనే. అన్ని పత్రికల స్లోగనులతో చార్టుల మీద అందంగా వ్రాసి సహాయపడింది.

లెక్కింపు రోజు —

నిలబడింది నలుగురు. సగం కన్నా ఎక్కువ ఓట్లు వచ్చిన కారణంగా నేను గెలిచానని ప్రకటించారు.

మమ్మల్ని బయటకు రానీయకుండానే అందరు అభినందనలు తెలియ చేస్తున్నారు. ఇదొక క్రొత్త అనుభవం, వెంటనే కమిటీ మీటింగన్నారు. ఆ కార్యక్రమాలన్నిటినీ పూర్తి చేసేటప్పటికి చీకటి పడుతూ వుంది. అప్పటి దాకా విమల కొందరు అమ్మాయిలతో నాకోసం వెయిట్ చేస్తూ నిలబడి ఉన్నారు ఇలా వుంటారని అనుకోలేదు అందుకే...

“సారీ! విమల గారు మీరు వెయిట్ చేస్తారనుకోలేదు. సారీ అండీ!” అమ్మాయిలందరికీ సారీ చెప్తూ ఉన్నాను.

“కంగ్రాచ్యులేషన్స్. ఏన్లేను కాని-ఇందాకటి నుంచి చూస్తున్నాను మీ బాధ, మీరు గెల్చిన సందర్భాన రేపు సాయంత్రం మా ఇంటిలో చిన్న పార్టీ ఏర్పాటు చేద్దామనుకుంటున్నాను” అంత వరకూ ఎందుకు వెయిట్ చేసిందో అర్థమయింది.

“ఇప్పుడేతే వద్దు, తర్వాత చూసుకోవచ్చులే”.

“అలాగా కాదు. రేపు ఇంటిలో పార్టీ వుంది. నాన్నగారి పర్మిషన్ కూడా తీసుకున్నా, వస్తా!” చాలా మంది మా ఇద్దర్నే చూస్తుండడం వల్ల త్వరత్వరగా మిగతా వాళ్ళతో పాటు వెళ్ళిపోయింది.

ఓ అయిదుగురు స్నేహితులతో పార్టీ అది. అరేంజ్ మెంట్స్ ఓకర్ చేసింది. వాళ్ళ నాన్నగారికి పరిచయం చేసింది.

“వీరే నాన్నగారూ, ‘రవిశాస్త్రి’ అంత నా కార్యకర్త అన్నట్లుగా చెప్పింది.


“కంగ్రాచ్యులేషన్స్ బాబూ! రండి కూర్చోండి” ఆహ్వానించారు.

గంభీరంగా కూడా పోలికలోనే ఉన్నారు. భారీ విగ్రహం. చూడగానే డి. యస్. పి. అనిపించేలా ఉన్నారు.

SRF

T. M. REGD.


SRF “RENUKA BRAND”



★ ELECTRIC MOTORS

★ PUMPS, BELT DRIVEN

★ PUMPS, MONOBLOCK SETS.



Manufacturers:

Sri Renuka Foundry

Ganapathy

COIMBATORE - 641 006.

Phone: 24730

"గాఢతరం లేవు కదా!"

"లేరండి ప్రశాంతంగా జరిగాయి".

"[illegible] అమ్మాయి చెపుతూ ఉంటుంది. తర్వాతికి అది బాగుంది కదా? మా డిపార్ట్‌మెంటులో చేరవచ్చు".

"చేరవచ్చు కాని, ఐ.ఏ.యస్.కి గాని ఐ.పి.యస్.కి గాని ప్రిపేర్ అవుదామని ఉందండీ".

"విష్ యు బెస్ట్ ఆఫ్ లక్. ఇంట్రస్టు ఉండి కష్టపడితే కష్టమేమీ కాదు. ట్రై చెయ్యి" అంటూ అంతలో ఫ్రెండ్స్ రావడం వలన వాళ్ళతో మాట్లాడుతూ వెళ్ళిపోయారు.

మంచి [illegible] ఆ పార్టీ ముగిసింది.

ఫంక్షన్లు, పార్టీలు అయిపోయాయి. కాస్త చదువుల్లో పడ్డాం. ఎంతో ఆనందంగా గడిచి పోతూంది కాలం. అప్పుడప్పుడు వాళ్ళింటికి వెళ్తూ ఉండేదాన్ని. దసరా సెలవు లిచ్చారు. సెలవుల్లో మంచి టూరు వెళ్ళవచ్చు అనుకున్న మా ఆనందాన్ని పెద్ద తుఫాను లాంటిదవచ్చి చెడగొట్టింది. అదే డి.యస్.పి. గారికి కలకత్తా ట్రాన్స్‌ఫర్. వెంటనే ఓ పది రోజులలో వెళ్ళి పోతున్నారు.

"నాకు చాలా బాధగా ఉంది నిన్ను విడిచి నేను ఉండలేను. మీ నాన్నగారు ఇక్కడ ఫామిలీ ఉంచమంటున్నారు. మన గురించి చెబుదా మనుకుంటే నేను అటు ఇటు కాకుండా ఉన్నాను. నువ్వు ఏమనుకున్నా నేను వదలటం లేదు! అంతే [illegible]" అంటూ ఎంతో చిన్నగా బాధగా చెప్పారు. తనకు తెలుసు నాకు పెండ్లి గురించి కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉన్నాయని, వాటిని మార్చు కోలేనని - తను ఏమీ మాట్లాడలేదు.

"ఉండేది నాలుగు రోజులే సినిమాకెడదాం" అంది. 'మరో చరిత్ర' సినిమా కెళ్ళాం. అదే మొదటి సారి చూడటం, ఆ [illegible] చూశాం. వాళ్ళింటిలో తన మీద పూర్తి నమ్మకంతో కొంత స్వేచ్ఛ ఇచ్చారు. అది ఇలా వినియోగించుకున్నాము.

వెళ్ళేరోజు —

"నేను వెళ్ళగానే ఉత్తరం వ్రాస్తాను. వెంటనే జవాబు వ్రాస్తావు కదూ? మీ కోసం ఎదురు చూస్తూ ఉంటాను. మీరు ఎంతకాలం వెయిటు చేయమన్నా చేయగలనండి. నా జీవితంలో మీరు తప్ప వేరొకరు రారు" అంటూ బాధతో మిళితమైన స్వరంతో చెప్పి - నుదుటి మీద - బుగ్గమీద ముద్దు పెట్టింది. "మరో చరిత్ర కథానాయికలా, నేను నుదుటి మీద ముద్దుపెట్టి నిన్ను మరచిపోలేను విమలా" అంటూ బాధతో నుదుటి మీద ముద్దు పెడుతూనే ఉన్నా. తనే తన బాహువులలో నన్ను బంధించి వదిలింది. అది ప్రేమతో నే - కాని కామంతో కాదు. అది నా జీవితంలో మొదట స్త్రీ కౌగిలి.

కాని అన్నీ అనుకున్నట్లు జరుగవు

కొన్నాళ్ళ నాటికి ఉత్తరాలతో జరిగిన మా స్నేహం వాళ్ళ నాన్న గారి ఆగ్రహానికి ముగిసి పోయింది. అప్పటికీ రహస్యంగా లెటర్సు వ్రాసుకుంటూ ఉండేవాళ్ళం. వాళ్ళ నాన్నగారు - అన్నగారు బలవంతాన ఒప్పించి వాళ్ళ బావతోనే వివాహం జరిపించారు.

కారణాలతో సహా "పెండ్లి పత్రిక" పంపించింది. కొన్నాళ్ళు నా జీవితంలో "శాంతి"ని మరి కొన్నాళ్ళు "అశాంతి"ని ఇచ్చి వెళ్ళిపోయింది నా [illegible] సుందరి

కొందరి జీవితాలను "ట్రాన్స్‌ఫర్" కలుపుతుంది. మా ఇద్దరి జీవితాలను తెనకలిపి కానే విడదీసింది ఆ "ట్రాన్స్‌ఫర్"!


# క థా ం జ లి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్సు బుక్ స్టాల్సులో దొరుకును.

◆ కథాంజలి ◆

నెం. 10, ముకుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.